**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 31.03.2024** **సమయం: 1810 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.వ్యవసాయంపై ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ నేత అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆరోపించారు. యాదాద్రి -భువనగిరి, జనగామ, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.**

**2.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, శాసనసభ్యులు కడియం శ్రీహరి తన కుమార్తె కావ్యతో కలిసి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.**

**3. వచ్చే ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఓటువేయాలని యావత్తు దేశం నిర్ణయించుకుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.**

**4.ఏసుక్రీస్తు పునరుత్థానం చెందిన ఈ రోజు రాష్ట్రమంతటా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు.**

KCR

-బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఈ రోజు యాదాద్రి-భువనగరి, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో పర్యటించారు. ఎండిన పంటలను

పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రం నుంచి బయలుదేరిన చంద్రశేఖర్ రావు మొదట జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని ధరావత్ తండా చేరుకున్నారు. అక్కడ పంటలు పోయి నిస్పృహలో ఉన్న రైతులను పరామర్శించారు. సత్యమ్మ అనే రైతు మాట్లాడుతూ..నాలుగు బోర్ వెల్స్ తవ్వినా నీరురాలేదని చెప్పింది. నీరులేక పంటలు ఎండిపోయాయని, నాలుగు లక్షల రూపాయల వరకు అప్పుమిగిలిందని ఆవేదన వ్యక్తం చేసింది. స్పందించిన చంద్రశేఖర్ రావు ఆమెకు ఐదు లక్షల రూపాయల సహాయం ప్రకటించారు. రైతులు ధైర్యం కోల్పోవద్దని, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతురుణమాఫీ కోసం పోరాడుతాననీ చెప్పారు. ఆయన తర్వాత సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గంలోని వెలుగుపల్లిని సందర్శించి...దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-PTC,JANGOAN**

ADD KCR

-అనంతరం సూర్యాపేటలో విలేఖరులతో మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే కారణమని చంద్రశేఖర్ రావు ఆరోపించారు. ప్రభుత్వం నీరు అందిస్తుందనే నమ్మకంతోనే రైతులు పంటలు వేశారని, మాట నిలబెట్టుకోకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని గత

వందరోజుల్లో  200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. నీరులేక వంద ఎకరాల్లో పంట ఎండిపోయిందని, వ్యవసాయ రంగంపై ఈ ప్రభుత్వానికి ఎటువంటి అవగాహన లేదని విమర్శించారు. తమ పాలనాకాలంలో విద్యుత్ కు, నీటికి కొరతలేదని గుర్తు చేశారు.

- ఎస్.డి.పి

JOIN

-భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు, శాసనసభ్యుడు కడియం శ్రీహరి కుమార్తె కావ్యతో కలిసి ఈ రోజు కాంగ్రెస్ లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన  ఆహ్వానాన్ని పురస్కరించకుని శ్రీహరి తమ అనుచరులతో చర్చలు జరిపి ఈ రోజు పార్టీలో చేరారు. కడియం శ్రీహరి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆయన కుమార్తె కావ్యకు బీఆర్ఎస్ నాయకత్వం వరంగల్ లోక్ సభ స్థానం కేటాయించింది. అయితే ఆమె తర్వాత ఆ పార్టీ తరఫున పోటీ చేయననీ ప్రకటించారు. వరంగల్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తండ్రికుమార్తెల్లో ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఇంకా స్పష్టం కాలేదు.

**--PN**

GHMC

-గ్రేటర్ హైదరాబాద్  పరిధిలో ఒకేసారి ఆస్తిపన్ను చెల్లించి రాయితీపొందే పథకం ఈ రోజు  ముగిసింది.90 శాతం వడ్డీమినహాయింపుతో ఈ రోజు  వరకు పన్ను చెల్లించారు. బీఎస్ఎన్ఎల్ సంస్థ తమ పరిధిలోని 140 విభాగాల ఆస్తిపన్ను 13 కోట్ల రూపాయలు చెల్లించినట్టు కమిషనర్ తెలిపారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోదల్చేవారు మై జీహెచ్ఎంసీ యాప్ ద్వారా గాని, జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాల వద్దవున్న పౌర సేవా కేంద్రాల్లోగాని లేదా బిల్ కలెక్టర్ వద్దగాని 90శాతం వడ్డీ రాయితీతో ఆస్తిపన్ను చెల్లించవచ్చునని సూచించారు.

--PN

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

-గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూళ్ల అంశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి  ఈ రోజు వెల్లడించారు. నిన్నటివరకు జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీల పరిధిలో 6 కోట్ల 92 లక్షల రూపాయల వసూలు చేసి 98.19 శాతం సాధించినట్టు  తెలిపారు. మిగిలిన 13 లక్షల ఆస్తిపన్ను వసూలు చేయడానికి అధికారులు కృషి చేయాలని కోరారు.

--పీటీసీ,  రాజన్న సిరిసిల్ల జిల్లా

**KISHAN**

-వచ్చే ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకే ఓటు వేయాలని దేశం యావత్తు నిర్ణయించుకుందని బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బేగంపేటలో జరిగిన సభలో ఆయన ఈ రోజు ప్రసంగిస్తూ..దేశం నలుమూలల బీజేపీ పటిష్ట నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలన కాలంలో విద్యుత్ కొరత, పారిశ్రామిక సమస్యలు ఉండేవని, ఇప్పుడు అదేపార్టీ అభివృద్ధి, సుస్థిరతను గురించి మాట్లాడుతున్నదని కిషన్ రెడ్డి అన్నారు.

**--PN**

OPPOSITION RALLY

-ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తదితర అంశాలకు నిరసనగా ప్రతిపక్ష ఇండియా కూటమి ఢిల్లీలోని రాంలీల మైదానంలో ఈ రోజు మహార్యాలీ నిర్వహించింది. ప్రతిపక్షాలను బెదిరించేందుకు కేంద్ర ప్రభుత్వం సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆరోపించారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకని, ప్రతిపక్షాలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పలువురు ప్రతిపక్ష నాయకులు ఈ

ర్యాలీలో పాల్గొన్నారు. గత సంవత్సరం జూన్ లో పట్నాలో ఇండియా బ్లాక్ ఆవిర్భవించిన తర్వాత ఇదేవారి మొట్టమొదటి బహిరంగ సభ.

**--NSD**

**BHARAT RATNA**

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాజీ ఉప ప్రధానమంత్రి లాల్ కృష్ణా అడ్వాణీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేశారు. రాష్ట్రపతి కొత్త ఢిల్లీలోని అడ్వాణీ నివాసానికి వెళ్ళి ఈ పురస్కారాన్ని అందించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, అడ్వాణీ కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడ్వాణీ మొక్కవోని అంకితభావంతో, అసాధారణమైన కృషితో దేశానికి ఏడుదశాబ్దాలకు పైగా సేవలందించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమ వేదికగా తెలిపారు.

--NSD

**FLIGHT**

-హైదరాబాద్ నుంచి అయోధ్యకు ఏప్రిల్ 2 నుంచి నేరుగా విమాన సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ప్రకటించారు. మంగళ, గురు, శనివారాల్లో వారానికి మూడు రోజులు విమానాలు నడుస్తాయని చెప్పారు. అయోధ్యలో శ్రీరాముని దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం

హైదరాబాద్ నుంచి అయోధ్యకు విమానాలు నడుపాలని లోగడ కిషన్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాకు లేఖ రాశారు.

**--PN**

**DAY EASTER**

**- రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులు ఈ రోజు ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. శిలువ మరణం పొందిన యేసుక్రీస్తు ఈ రోజు** పునరుత్థానం చెందారని విశ్వసిస్తారు. దేశవ్యాప్తంగా గత రాత్రి నుంచే చర్చిల్లో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. శిలువ వేయబడిన క్రీస్తు పునరుజ్జీవితులైనందుకు ఆనందోత్సాహాలు జరుపుకుంటూ వసంత రుతువుకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

--NSD

అరుణ

-ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని, ప్రజల్లో బీజేపీకి వస్తున్న స్పందన చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహించలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకు సాధ్యం కానీ హామిలను ఇచ్చి ప్రజా

వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరా పరాభవం తప్పదని మహబూబ్ నగర్ లో విలేఖరులతో మాట్లాడుతూ తెలిపారు.

--స్ట్రింగర్, మహబూబ్ నగర్

**కరీంనగర్ జిల్లా**

**-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని కరీంనగర్ బీఆర్ఎస్ ఎం.పి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా అలుగునూరుతో జరిగిన మానకొండూరు నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువ చైతన్య సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ ఏర్పాటయ్యాక తమ ప్రభుత్వం 26 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు.**

**--పీటీసీ, కరీంనగర్**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 31st MARCH, 2024**

**SDP: MGL** **PAGE NO: 01**

## HEADLINES:

1. BRS President and Former Chief Minister Chandrashekar Rao blame Congress government for the farm crisis in the State.Tours damage crops hit in Yadadri Bhuvanagiri, Jangaon and Suryapet districts.